HDFC BANK We understand your world **HDFC బ్యాంక్ లిమిటెడ్**

డిమాండ్ నోటీస్

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
రీజినల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **26-09-2024**న నిరర్థక ఆస్తి **(NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **19-09-2024**న సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం
1. మెసర్స్ కెమిన్న్‌టెక్ ల్యాబొరేటరీస్ (రుణగ్రహీత), దాని భాగస్వాములచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. ప్లాట్ నెం.10/11, రోడ్ నెం.5, ఐడిఎ, నాచారం, సిడిసి టవర్ సమీపాన, మేడ్చల్ మల్కాజ్గిరి, తెలంగాణ రాష్ట్రం-500076, ఫోన్ నెం.: 040 29704569, 9177846399, 8886811153, 9963384404, ఇమెయిల్ ఐడి: srinivas@keminnteklabs.com, accounts@keminnteklabs.com. **2. శ్రీ కొలుపుల శ్రీనివాస్ (గ్యారంటార్), తండ్రి శ్రీ కొలుపుల నర్సయ్య**, నెం. 9-94/7, ప్లాట్ నెం.76, లక్ష్మీనగర్ కాలనీ, హుడా లేఅవుట్, ఎన్‌టీఆర్ విగ్రహం సమీపాన, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ-500039, ఫోన్ నెం.: +91 9177846399, ఇమెయిల్ ఐడి: srinivas@keminnteklabs.com, **3. కుమారి పెద్దోళ్ల విజయలక్ష్మీ (గ్యారంటార్) తండ్రి శ్రీ బాలయ్య జంగిలి**, నెం. 3-39, రామన్నగూడ, న్యాలట, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501503, ఫోన్ నెం.: 9858190581, 9963384404, ఇమెయిల్ ఐడి: peddolavijaya@gmail.com, మరియు కుమారి పెద్దోళ్ల విజయలక్ష్మీ తండ్రి శ్రీ బాలయ్య జంగిలి, ఫ్లాట్ నెం.202, మన్‌భుమ్ కాకతీయ అపార్ట్‌మెంట్స్, వీధి నెం.1, కాకతీయ నగర్, సాయిబాబా గుడి ఎదురుగా, హబ్సిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500007, ఫోన్ నెం.: 9858190581, 9963384404, ఇమెయిల్ ఐడి: peddolavijaya@gmail.com, **4. శ్రీ కె.శ్రీశైలం (గ్యారంటార్), తండ్రి: శ్రీ కొలుపుల నర్సయ్య**, నెం. 9-94/7, ప్లాట్ నెం.76, లక్ష్మీనగర్ కాలనీ, హుడా లేఅవుట్, ఎన్‌టీఆర్ విగ్రహం సమీపాన, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ-500039, ఫోన్ నెం.: 8866358540, 9866358540, ఇమెయిల్ ఐడి: srishailam_0205@yahoo.co.in, **5. శ్రీ కొల్లు బాల్‌రాజ్ (గ్యారంటార్) తండ్రి శ్రీ ఐలయ్య కొల్లు**, ఇం.నెం. 2-129/5, విజయపురి కాలనీ, బాలాజి నర్సింగ్ హోమ్ సమీపాన, వార్డ్-13, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500039, ఫోన్ నెం.: 9393005551, ఇమెయిల్: kolu.srinivas@gmail.com. **6. శ్రీమతి కట్ట స్వాతి (గ్యారంటార్) భర్త శ్రీ కట్ట వెంకట లక్ష్మీనరసింహ రెడ్డి**, నెం. 9-10, మెయిన్ రోడ్, ఎన్‌టీఆర్ విగ్రహం సమీపాన, బోడుప్పల్, ఘట్కేసర్, బోడుప్పల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500022.	**డిమాండ్ నోటీసు తేది: 19-09-2024,** డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 7,51,33,381.10 (ఏడు కోట్ల యాభై ఒక్క లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయల పది పైసలు మాత్రమే)** మరియు **31-08-2024** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ NPA తేది: **26-09-2024.**

క్ర.సం.	స్థిరాస్తి వివరణ	తనఖాదారు
1	**ఆస్తి- (SRO ఉప్పల్ యొక్క సేల్‌డీడ్ నెం. 15866/2016 ద్వారా కవర్ చేయబడినది):** ఐడిఎ నాచారం, GHMC పరిధి, కాప్రా సర్కిల్-1, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వద్ద గల, (ఆర్‌సిసితో) 3260 చ.అ.ప్లింత్ ఏరియాతో సెల్లార్ కలిగిన, 3260 చ.అ. ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 2480 చ.అ. ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు, 1686 చ.అ.ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తు మరియు 1686 చ.అ. ప్లింత్ ఏరియాతో మూడవ అంతస్తు కలిగిన, ఎక.0-10 గుంటలు లేదా 1210 చ.గజాలు లేదా 1011.56 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.లు. 49, 50 మరియు 51 లో ప్లాట్ నెం.10/11పై బిల్డింగ్ యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 40'వెడల్పు రోడ్, దక్షిణం: హైదరాబాద్ ప్లైవుడ్ ఇండస్ట్రీ, తూర్పు: వి.డేవిడ్ క్రిష్టఫర్ భూమి, పడమర: S.O.L&R&D.	M/s Keminnte Laboratories

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(ల)ను కోరడమైనది, లేనియెడల SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్య తీసుకోబడును.
సెక్యూరిటీలను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు)ను కోరడమైనది.

తేది: 28-09-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్**

మహిళల వేషధారణలో వేధింపులు

పురుషుల గ్యాంగ్ అరెస్ట్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): మహిళల వేషధారణలో షాపు యజమానులను, వాహనదారులను , పాదచారులను వేధిస్తూ.. డబ్బులు దండుకుంటున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలోని మాయాబజార్ హోటల్ సమీపంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కార్ఖానా పోలీసుల సహకారంతో ఈ బెగ్గర్స్ టీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ వాహనదారులను, పాదచారులను తీవ్రంగా వేధిస్తూ, షాపుల్లో డబ్బులు దండుకుంటున్న ఈ గ్యాంగ్ సభ్యులు పురుషులైనప్పటికీ.. మహిళలుగా చెలామణి అవుతున్నారని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో దిన్న చిత్ర అలియాస్ సురేశ్, ముంతాజ్ అలియాస్ బాషా, అషు అలియాస్ షఫీ, సమీర అలియాస్ ఇషాక్, చాందినీ అలియాస్ కుమార్, జయశ్రీ అలియాస్ రమేశ్, మనీషా అలియాస్ మాల్తేష్ ఉన్నారని డీసీపీ పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి వారిని ప్రోత్సహించవద్దని, ఏదైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని ఆయన కోరారు. వీరిని అరెస్ట్ చేయడంలో చొరవ చూపిన నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన కె.సైదులు, శ్రీనివాసులు దాసు, జ్ఞానదీప్ బృందాన్ని ఈ సందర్భంగా డీసీపీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హయత్‌నగర్, సెప్టెంబర్ 27: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ కట్ట వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హస్తినాపురం నివాసి రవీందర్‌రెడ్డి (47) రియల్ ఎస్టేట్ వ్యాపారి. పెద్దఅంబర్‌పేట నుంచి ఎల్బీనగర్‌కు వైపు వెళ్తుండగా.. రవీందర్‌రెడ్డి ప్రయాణిస్తున్న స్కూటీ.. ముందుగా వెళ్తున్న టస్కర్ లారీని ఢీకొనడంతో అతడు కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్తింటి వేధింపులు.. ఆత్మహత్య

పూజ భారి (ఫైల్).. ముఖేశ్ భారి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 27: భర్త, అత్తామామలు పెడుతున్న వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ కథనం ప్రకారం.. పద్మశాలిపురానికి చెందిన ముఖేశ్ భారి (32), పూజ భారి(31) దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. ఇంట్లో వీరితో పాటు అత్తామామలు బాల్‌కిషన్ భారి, చంపా భారి ఉంటున్నారు. ముఖేశ్ బేగంబజార్‌లో డ్రై ఫ్రూట్స్ వ్యాపారి. పూజ తల్లిదండ్రులు కూడా ఆమె ఇంటి ఆవరణలోనే ఉంటున్నారు. ఇదిలా ఉండగా.. ముఖేశ్, పూజ కాపురం.. వివాహమైన కొద్ది రోజులు మాత్రమే సజావుగా సాగింది. ఆ తర్వాత నిత్యం ముఖేశ్ గంజాయి, డ్రగ్స్, మద్యం సేవించి ఇంటికి వచ్చి.. తల్లిదండ్రుల ఎదుటే భార్యను చిత్రహింసలు పెట్టాడు. అత్తామామ కూడా ముఖేశ్‌కు లేనిపోని మాటలు చెప్పి.. అతడిని మరింత రెచ్చగొట్టారు. అనుమానంతో ముఖేశ్.. భార్యను ఇంట్లో పెట్టి బయట నుంచి తాళంవేసి వెళ్లేవాడు. గొడవ పడొద్దని పలుమార్లు కుల పెద్దలు కూడా నచ్చజెప్పారు. అయినా, ముఖేశ్‌లో మార్పు రాలేదు. గురువారం రాత్రి కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. మనస్తాపం చెందిన ఆమె అదే రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్‌పై హైకోర్టు మండిపాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మేనేజింగ్ కమిటీ అవకతవకలపై సమర్పించిన విచారణ నివేదిక మేరకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎందుకు స్పందించలేదని సహకార శాఖ కమిషర్, రిజిస్ట్రార్ హరితపై హైకోర్టు మండిపడింది. చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని, జైలుకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. విచారణ నివేదికపై చర్యలు తీసుకోవడంలో జాప్యంపై పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను అక్టోబరు 18వ తేదీకి వాయిదా వేసింది. గత మేనేజింగ్ కమిటీ అవకతవకలపై విచారణ జరిపి సమర్పించిన నివేదికపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో జూబ్లీ హిల్స్ సొసైటీ మాజీ కార్యదర్శి మురళీ ముకుంద్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ సి.వి.భాస్కర్ రెడ్డి శుక్రవారం విచారించారు. విచారణకు సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్ ఎం.హరిత వ్యక్తి గతంగా హాజరయ్యారు. విచారణ నివేదికను పిటిషనర్‌కు అందజేశారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరిగిందో పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

జీతాలు ఇవ్వకపోతే ధర్నా చేస్తాం..

సిటీబ్యూరో, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఔట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ట్రేడ్ యూనియన్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. టెక్నికల్, నాన్ టెక్నికల్, పారామెడికల్ సిబ్బందికి జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ 3న ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు ప్రదేశ్ కుమార్, కిరణ్, మహేందర్, సర్తాజ్, రవి, సాయి, సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ అంతర్ కళాశాలల స్విమ్మింగ్ చాంప్‌లో.. మూడు బంగారు పతకాలతో మెరిసిన మనీశ్

హైదరాబాద్ ఆట ప్రతినిధి, సెప్టెంబర్ 27: ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాలల స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థి కె.మనీశ్ గౌడ్ మూడు బంగారు పతకాలతో రికార్డును నమోదు చేశారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్‌పూల్‌లో బద్రుకా కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో కె.మనీశ్, అతిఫ్ ముజమ్మిల్, జి.హరీశ్ మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నారు. విజేతలకు జీహెచ్‌ఎంసీ జోనల్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ట్రోఫీని అందజేశారు.

నందకుమార్ ఇంటి ఎదుట బైఠాయించిన బాధితురాలు, కుటుంబ సభ్యులు

పెండ్లి పేరుతో మోసం.. నిందితుడి ఇంటి ఎదుట బాధితురాలు నిరసన

హయత్‌నగర్, సెప్టెంబర్ 27: పెండ్లి పేరుతో నమ్మించి.. మోసానికి పాల్పడిన నిందితుడి ఇంటి ఎదుట బాధితురాలు శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆందోళన చేపట్టింది. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా, నాంపల్లి మండలం, కాందార్ తండాకు చెందిన సభావత్ నందకుమార్ నగరానికి వచ్చి వనస్థలిపురంలోని మహాలక్ష్మి కాలనీలో ఉంటున్నాడు. అతడు ఎస్‌బీఐ బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మీసాల తండాకు చెందిన ఓ యువతితో నందకుమార్ పరిచయం ఏర్పడింది. పెండ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి పెళ్లి చూపుల వరకు వెళ్లాడు. గత ఆరు నెలలుగా యువతితో కలిసి తిరిగిన నందకుమార్.. పెండ్లి చేసుకోవడానికి నిరాకరిస్తున్నాడు. దీంతో తాను మోసపోయానని గుర్తించిన బాధిత యువతి శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వనస్థలిపురంలోని నందకుమార్ ఇంటి ఎదుట ఆందోళన చేపట్టింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ మహం మాంత్రికుడు

★కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిట్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE

★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

KIDNEY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

FLAT FOR SALE

★Moosapet Anjaneya Nagar, Rd.No. 9, GHMC Permission 2 B/R Dlx. E/F: 1080 & N/F: 1000 Sft. for Sale. Ph: 8463940767, 9440382528, 8801307158. NT-334816

★Jeedimetla, TSIIC Colony, shapur Rd. New 2 & 3 BHK, 1000 - 1550 Sft. @ 5,500/- per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-334818

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

HOUSE FOR SALE

★Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-338852

★మాదాపూర్, మేడ్చల్, ఫోరంమాల్, టోలిచౌకి, పంజాగుట్టలో పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్, లేడీస్ కావలెను. ESI, PF కలదు. SBN సర్వీసెస్, పంజాగుట్ట. 8790888171 / 9121949397. NT-331780

★ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్ Sec-bad భువనగిరిలో ప్లాట్లు మార్కెటింగ్ కోసం (M/F), BDO (LIC, VRS, ఫ్రెషర్స్/EXP) P/F టైం కావాలి. నెలకు 1 లక్ష ఆపై సంపాదన. Ph: 9866645031. NT-338854

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

CHANGE OF NAME

★I, KESHAV PADMA, W/o. Keshav Srinivas Rao, R/o. 103A Badruka Apartment, Rd.No. 12, Khairatabad, Hyd-34, TS. Changed My Name as KESHAV PADMA RAO. NT-334817

★I, USHA JYOTHI MADAKAM KRISHNA MOHAN, D/o. Krishna Mohan Madakam, R/o. 3-87/6/d, Plot No. 46, Aditya Nagar, Phase 1, Gurramguda-501 510 have Changed My Name to USHA JYOTHI MADAKAM for all purposes. NT-12042

★I, PADMA ESHWARAN, W/o. A.K. Eshwaran, Hyderabad. As per My School Record My Name was mentioned as A N PADMA, D/o. Anikode Arunachalam Narayana Iyer. So, above mentioned PADMA ESHWARAN belongs to me only for all Record purpose. NT-1336

★I, ZAFFAR KHAN, S/o. Mahemood Khan, R/o. H.No. 3-1-109, Bangala Galli, Bhainsa, Nirmal Dist., Passport bearing No. K085126 hereby Change My Name ZAFAR ALI KHAN to ZAFFAR KHAN for all future purposes. NT-335171

★I, SHAIK RASOOL BE, R/o. H.No. 12-2-416/24 and 25/B, F.No. 101, Ushodaya Colony, Gudimalkapur, Hyderabad-500 028, Passport bearing No: N4095832 hereby Change My Father's Name MASUM BAIG to MOGHAL MASOOM BAIG for all future purposes. NT-335170

LOST

★I, P.NIRANJAN, S/o. Sreehari, H.No. 2-2-647/235/13/A, Amberpet, Hyderabad, has Lost My Original Sale Deed Doct.No. 570/2005, while house shifting from Old City to Amberpet. If anyone on pls. Cont: 9550359026. NT-335068

★I, K.SRINIVASU, S/o. Late K.Rajesham, H.No. 16-2-751/55/25, Plot No. 25, GA-2, S.B.H. Colony, Gaddiannaram, Saidabad, Hyderabad-500 059. Lost Original Sale Deed Document No. 1511/1977, while traveling from Balapur to Maheshwaram. If anyone found, please Contact: 9989035509. NT-338768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

వీసా, ఉద్యోగం పేరుతో మోసం.. మహిళపై కేసు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 27: యూకే వెళ్లేందుకు వీసాతో పాటు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన ఘటనలో ఓ మహిళపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ కథనం ప్రకారం.. బైరామల్‌గూడకు చెందిన శివకుమార్ విదేశాలకు వెళ్లి ఉద్యోగం చేసే ఆలోచనలో ఉన్నాడు. ఉద్యోగ నిమిత్తం స్నేహితుడైన సరిపల్లి రాహుల్ తేజ్‌తో కలిసి విజయవాడలోని లబ్బీపేటలో ఎమ్మార్టీఎస్ కన్సల్టెన్సీని నిర్వహిస్తున్న హారిక రవితేజను 2022 నవంబర్‌లో హోటల్ స్వర్ణ హైట్స్‌లో కలిశారు. యూకేలో ఉంటున్న సాయిచందు సందినేని ద్వారా యూకే వెళ్లేందుకు వీసాతో పాటు అక్కడ ఉద్యోగం ఇప్పిస్తానని హారిక రవితేజ తెలిపింది. వీసా, ఉద్యోగం, వీసా అప్లికేషన్ నిమిత్తం రూ. 16.50 లక్షల ఖర్చు అవుతుందని తెలుపగా.. అందుకు శివకుమార్ అంగీకరించాడు. దశలవారీగా ఏప్రిల్ 2023 లోపు రూ. 16.50 లక్షల నగదును హారిక రవితేజకు చెల్లించాడు. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ పూర్తయిన మూడు నెలల్లోపు వీసా ఇప్పించి పంపిస్తానని తెలిపింది. మూడు నెలలు గడిచినప్పటికీ వీసా ఇప్పించకపోవడంతో.. ఆమెను సంప్రదించగా జూన్ 2023 లోపు వీసా వస్తుందని నమ్మబలికింది. జూన్ నెల గడిచినా ఆమె వీసా ఇప్పించకపోవడంతో.. ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వాలని శివకుమార్ ఆమెను కోరాడు. తీసుకున్న డబ్బులో రూ. 11.45 లక్షలు తిరిగి ఇవ్వగా.. మిగిలిన రూ. 5.05 లక్షలు ఇవ్వకుండా వాయిదాలు వేస్తూ వస్తున్నది. వీసాతో పాటు ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేయడమే కాకుండా.. డబ్బులు పూర్తిగా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న హారిక రవితేజపై చర్యలు తీసుకోవాలంటూ శివకుమార్ ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హయత్‌నగర్‌లో చైన్ స్నాచింగ్

హయత్‌నగర్, సెప్టెంబర్ 27: నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలో నుంచి దుండగుడు పుస్తెల తాడు తెంచుకొని పారిపోయాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని హైమావతి కాలనీకి చెందిన లక్ష్మి గురువారం రాత్రి సిగ్మ ఆస్పత్రి నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నది. మార్గమధ్యలో ఉన్న గాంధీ విగ్రహం, ఆధార్ సెంటర్ మీదుగా వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన దుండగుడు ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫెడెక్స్.. అలర్ట్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 27: మేము కస్టమ్స్ అధికారులం.. పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ.. బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజుతున్న ఫెడెక్స్ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఫెడెక్స్ మోసాలను ఎలా అరికట్టాలి.. ఎవరికి ఫిర్యాదు చేయాలన్న అంశాలపై అవగాహన కల్పిస్తూ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి మోసాల బారిన పడిన వారు వెంటనే స్థానిక సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని, cybercrime.gov.in, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నం.1930కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

ఆర్‌పీ పట్నాయక్ కుమారుడి చెవి కొరికిన సీనియర్ విద్యార్థి

పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్నాయక్.. కేసు నమోదు

మాదాపూర్, సెప్టెంబర్ 27: ర్యాగింగ్ చేస్తున్నాడంటూ సీనియర్ విద్యార్థిపై ఆర్‌పీ పట్నాయక్ కుమారుడు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశాడు. ప్రిన్సిపాల్ ఆ సీనియర్ విద్యార్థిని పిలిచి మందలించారు. దీంతో పగ పెట్టుకున్న ఆ సీనియర్ విద్యార్థి కోపంతో ఆర్‌పీ పట్నాయక్ కుమారుడి చెవి కొరికాడు. ఈ ఘటన శుక్రవారం రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న కథనం ప్రకారం.. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్‌పీ పట్నాయక్ కుమారుడు వైష్ణవ్ శంకర్‌పల్లి పరిధిలోని దొంతన్‌పల్లిలో ఉన్న ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్‌లో బీబీఏ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో శ్యామ్ అనే విద్యార్థి కూడా బీబీఏ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. అయితే, గత కొన్ని రోజులుగా శ్యామ్ ర్యాగింగ్ చేస్తున్నాడంటూ ఇటీవల వైష్ణవ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ కళాశాల ప్రిన్సిపాల్.. శ్యామ్‌ను పిలిచి మందలించి, ర్యాగింగ్ చేయవద్దని కౌన్సెలింగ్ చేశారు. కాగా, గురువారం శ్యామ్, వైష్ణవ్ కళాశాల బస్సులో బయలుదేరారు. మణికొండ చేరుకున్న తర్వాత శ్యామ్ కోపంతో వైష్ణవ్ చెవిని కొరికాడు. వైష్ణవ్ జరిగిన విషయాన్ని తన తండ్రి ఆర్‌పీ పట్నాయక్‌కు తెలిపాడు. అదేరోజు కుమారుడితో కలిసి రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పట్నాయక్.. శ్యామ్‌పై ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నాంపల్లి కోర్టు గ్రంథాలయ కార్యదర్శిపై హత్యాయత్నం

నిందితుడిపై కేసు నమోదు

న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు డిమాండ్

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న న్యాయవాది దయాకర్‌పై హత్యాయత్నం జరిగింది. కత్తితో దాడి చేసిన నిందితుడు ప్రశాంత్‌కుమార్‌పై శుక్రవారం ముషీరాబాద్ పోలీసులు 109 బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి.. ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్‌రూం అపార్టుమెంట్‌లోనే నివసిస్తున్న నిందితుడు.. దొంగతనాలకు పాల్పడుతున్నాడని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడనే నేపంతో కత్తితో దాడికి పాల్పడినట్టు న్యాయవాది పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయవాది దయాకర్‌పై జరిగిన దాడిని నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి లడ్డా, సభ్యులు ఖండించారు. నిందితుడికి శిక్షలు ఖరారయ్యే విధంగా సాక్ష్యాధారాలను సేకరించాలని, నిందితుడి తరఫున ఇతర న్యాయవాదులెవ్వరూ కేసును వాదించరాదని సూచించారు. తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయవాదులకు రక్షణ చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, దాడులను ఆపాలంటే రక్షణ చట్టాలను అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

రాజీయే రాజమార్గం

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాజీయే రాజమార్గం.. అనే నానుడి అక్షరాల నిజం చేసేందుకు ప్రతీ మూడు నెలలకోసారి జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి నేతృత్వంలో లోక్ అదాలత్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కక్షిదారులకు కావాల్సిన భోజన, నీటి సరఫరాతో పాటు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తగు చర్యలు చేపట్టారు. సికింద్రాబాద్, మనోరంజన్, నాంపల్లి కోర్టుల్లో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో రాజీ చేసుకునేందుకు సహకారాన్ని అందించారు. రాజీ చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని కక్షిదారులు గమనించాలని సూచించారు. కోర్టుల చుట్టూ తిరిగే అవకాశముండదని, అధిక కేసుల పరిష్కారానికి అధికారులు సహకరిచేలా చర్యలు చేపట్టారు. కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెట్టీ కేసులు, ట్రాఫిక్ చలాన్లు, ఈ-పెట్టీ కేసులను తొలగించే వీలుంటుంది. వాహనాలపై నమోదైన అధిక చలాన్లను తగ్గించి చెల్లించే వెసులుబాటును సైతం కల్పించే అవకాశముంది. లోక్ అదాలత్‌లో పరిష్కరింపబడిన కేసులకు అప్పీలు (ఉన్నత న్యాయస్థానం) చేసుకునే అవకాశముండదు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యంగా తొలగించుకునేందుకు ఇదొక మంచి అవకాశం. కక్షిదారులు సంబంధిత పోలీసు స్టేషన్లను సంప్రదించి.. కేసులను కొట్టేసుకునేందుకు లోక్ అదాలత్‌లో భాగం పంచుకోవాలంటూ ఇటీవల పలు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

హీరో జూనియర్ ఎన్టీఆర్ కటౌట్‌కు మంటలు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 27: జూనియర్ ఎన్టీఆర్ హీరోగా.. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందించిన దేవర చిత్రం శుక్రవారం భారీ ఎత్తున విడుదలైంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ -35 థియేటర్‌లో ఈ చిత్రంలో విడుదలైన సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు పేల్చారు. దీంతో ప్రమాదవశాత్తు జూనియర్ ఎన్టీఆర్ కటౌట్‌కు నిప్పు అంటుకుంది. వెంటనే స్పందించి థియేటర్ సిబ్బంది ఫైర్ సేఫ్టీ పరికరాల సహాయంతో మంటలార్పే ప్రయత్నం చేశారు. అదే విధంగా విషయం తెలుసుకున్న ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ నేతృత్వంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా, ఎన్టీఆర్ కటౌట్ తగలబడుతున్న ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం నచ్చని కొంత మంది ఎన్టీఆర్ కటౌట్‌ను తగలబెట్టి ఉంటారన్న ప్రచారం కూడా విస్తృతంగా జరిగింది.